


ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 120 శనివారం 3-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 7 వెల : 5 రూ/..



## దేశానికే రోల్‌మోడల్‌గా
# నిలిచిన రాష్ట్రం

- దేశానికే రోల్‌మోడల్ నిలిచిన రాష్ట్రం
- తెలంగాణ ప్రతిష్ఠను దేశ స్థాయిలో
- చాటిన ప్రతి ఒక్కరికీ అభినందనలు - 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం

**న్యూఢిల్లీ, మే 2:** దేశవ్యాప్తంగా జరగబోయే ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియకు తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలవడం తనకెంతో గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం ముగిసిన తర్వాత ఆయన 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "జనగణనలో కులగణనకు తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సీడబ్ల్యూసీ కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. నాలుగు గోడల మధ్య, నలుగురి ఆలోచనలతో కాకుండా.. మొత్తం పౌరసమాజం, తెలంగాణ మేధావులు, వివిధ కులసంఘాల నాయకులు, విద్యావేత్తల నుంచి అత్యంత పారదర్శకంగా సలహాలు, సూచనలు స్వీకరించి శాస్త్రీయంగా తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టిన విషయాన్ని సీడబ్ల్యూసీ తన తీర్మానంలో ప్రస్తావించింది. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియ విషయంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవడం నాకెంతో గర్వకారణంగా ఉంది. అత్యద్భుతంగా, అత్యంత పారదర్శకంగా కులగణన నిర్వహించి తెలంగాణ ప్రతిష్ఠను దేశ స్థాయిలో చాటిన ప్రతి ఒక్కరికీ మరోసారి నా అభినందనలు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు సీడబ్ల్యూసీ సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ తాము కేవలం కులాల లెక్కలు మాత్రమే తీయలేదని, వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా పరమైన వెనుకబాటుతనాన్ని కచ్చితంగా నిర్ధారించామని చెప్పారు. ఇంత పకడ్బందీగా కులగణన గతంలో ఎప్పుడూ జరగలేదని తెలిపారు. తాము జరిపిన కులగణన ఆధారంగా అభివృద్ధి ఫలాలను, ఉపాధి కల్పనను అందించే విషయంపై చర్యలు ప్రారంభించామన్నారు.

కోయ పున్నెం ధర్మప్రచారక్, ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త

# "చుంచు రామకృష్ణ డిఇతో
## తొలి సమయం ముఖాముఖి"



ఈ దేశ మూల వాసులైన ఆదివాసీ తెగల అస్తిత్వం,5వ షెడ్యూల్ లోని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఆదివాసీ చట్టాల అమలు,సంస్కృతి పరిరక్షణ కోసం గత 8 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రయాణం మొదలు పెట్టి, 5 రాష్ట్రాల్లోని ఆదివాసీ తెగల ఐక్యత కోసం, ప్రజాస్వామ్యయుత పోరాటం కోసం, ఆదివాసి సాంస్కృతిక చైతన్యమే పోరాట రూపంగా ఎంచుకున్న ఆదివాసి 9 తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మం ప్రచారక్, చుంచు రామకృష్ణ డి ఇ, ట్రాన్స్ కో తో తొలి సమయం ఎడిటర్ వి. అయోధ్య రామయ్య "ముఖాముఖి కార్యక్రమం"

మిగతా 5,6 లో...



"కెసిఆర్ కుటుంబం లో రాజకీయ సంక్షోభం ఏర్పడిందా! కవిత లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్ళడానికి కుటుంబ సభ్యుల కుట్రలే కారణంగా భావిస్తూ సొంత రాజకీయకుంపటి పెట్టుకుంటోందా! బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటే అంటున్న బీజేపీ, లేదు లేదు బిజెపి బీఆర్ఎస్ ఒకటే

## కవిత సామాజిక తెలంగాణ రాగానికి
# "స్వరకర్త కెసిఆర్"
## రైతుబంధులో శాస్త్రీయత లేదు...

- భూమి లేని పేదలకు ఏమి చేయలేక పోయాం - తలసరి ఆదాయం తేడాలెందుకు!
ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ ఓట్ బ్యాంక్ ను ప్రోది చెయ్యడానికే కొత్త నాటకానికి తెర

7 లో..

అంటున్న కాంగ్రెస్ ఈ రెండు జాతీయ పార్టీల బి ఆర్ ఎస్ నలిగి పోకుండా తెలంగాణ లో బిఆర్ఎస్ మనుగడ ను కాపాడు కోవడానికి కెసిఆర్ రాజకీయ వ్యూహమా! అనేక ప్రశ్నలు తెలంగాణా రాజకీయవర్గాల్లో సర్వత్రా చర్చలతో పాటు కల్వకుంట్ల కవిత మాటల పై ఆసక్తి చోటుచేసుకుంది కవిత కొత్త పార్టీ పెడుతుందా!బీసీ కార్డు పై ఎస్సీ ఎస్టీ బీసీ ఓట్ బ్యాంక్ ను ప్రభావితం చేస్తుందా! అనే మాటను అంటుంచితే రైతుబందును కవిత తృణీకరించి మాట్లాడే మాటలవెనుక, సామాజిక తెలంగాణా రాగం మొత్తానికి కెసిఆరే కథ, దర్శకత్వం స్క్రీన్ ప్లే, స్వరకల్పన అనే అనుమానాలు అభిప్రాయాలు తెలంగాణ సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. బీజేపీ కాంగ్రెస్ రెండు జాతీయ పార్టీలు బీసీ కులగణన, జనాభా లెక్కలతోపాటు కులగణన అంశం తెరమీదికి వచ్చింది. ఇదే అదనుగా కాంగ్రెస్ టీఆర్ఎస్ బిజెపిల నడుమ కెసిఆరే రాజకీయవ్యూ హాత్మక ఎత్తుగడలో భాగంగా కవిత సామాజిక తెలంగాణ రాగానికి స్వరకర్త అయి ఉండ వచ్చును అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి, ఈమధ్య కాలంలో వరంగల్ రజతోత్సవసభ లో కెసిఆర్ పల్ల బడిన స్పీచ్, కవిత సామాజిక తెలంగాణ అంశం కంటే ముందు కొన్ని రాజకీయ పరిణామాలు చర్చిద్దాం "

# దేశవ్యాప్త కులగణన రాహూల్ గాంధీ ఘనతే

## కులగణనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం



**బచ్చన్నపేట మే 2 తొలి సమయం న్యూస్**
బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ అన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగననకు అంగీకారం తెలిపిందని కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన పట్ల రాహుల్ గాంధీ,సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్

**బచ్చన్నపేట మే 2 తొలి సమయం న్యూస్**
బచ్చన్నపేట మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలను సమావేశం కలవడం జరిగింది దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో కులగణాల కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం జరిగింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇలా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకై ఎల్లప్పుడు బిజెపి పార్టీ అహర్నిశలు పేదల ప్రక్షాన బిజెపి పార్టీ ఉంటుందని దేశం కోసం అహర్నిశలు పనిచేస్తూ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సంతోష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహిపాల్, కూరల వెంకటరెడ ,దేవర ఎల్లయ్య,శశిధర్ రెడ్డి, శీలం కోటి రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణను దేశంలోనే గర్వించదగిన రాష్ట్రంగా చేసిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి

**తొలిసమయం, ఇల్లందు.మే, 02.**
తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇంతవరకు ఏ నాయకుడు తీసుకొనటువంటి చారిత్రాత్మకమైన సంచలమైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతం వహిస్తుందని నిరూపించిన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, భారత్ జోడో యాత్రలో దేశంలో కులగణన చేపట్టాలని ప్రత్యేక డిమాండ్ చేసిన బావి ప్రధాని రాహుల్ గాంధీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు కామేపల్లి మండలం కొత్త లింగాలలోని మాజీ మంత్రివర్యులు, రా%శీ% రెడ్డి వెంకటరెడ్డి గారి విగ్రహం వద్ద రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన జరిగిన పాలాభిషేకంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, రాజకీయాలు పార్టీలకతీతంగా బీసీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చే 78 సంవత్సరాలు అయినప్పటికీ బీసీలను ఏ కేంద్ర ప్రభుత్వం గానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం గానీ గుర్తించలేదని, కేవలం తమ ఓటు బ్యాంకుకు మాత్రమే, తమ స్వార్థం కోసం వినియోగించుకున్నారని, కానీ భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన కార్యక్రమంలో దేశంలో బీసీల కులగణన చేపట్టాల్సిన అవసరం ఉందని, 60 శాతం పైగా ఉన్న బీసీలకు తక్షణమే న్యాయం చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేయడంతో ఈరోజు కేంద్ర ప్రభుత్వం వణికిపోయింది. బీసీలను నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజులలో పుట్టగతులు ఉండవని అంతేకాకుండా మొదటిసారిగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తెలంగాణ నుంచి అసెంబ్లీ తీర్మానం పార్లమెంటుకు రావడం చర్చనీయాంశమైనది. మన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీలకు న్యాయం చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకొన్నారని మల్లి బాబు యాదవ్ పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బిసి కుల గణన ప్రకటన ను చిత్తశుద్ధితో అమలు చేయాలని మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , రాంరెడ్డి జగన్నాథ రెడ్డి, మేకపోతుల మహేష్ దమ్మాలపాటి సత్యం, పాటిబండ్ల ప్రసాదు, దేవండ్ల రామకృష్ణ,బాలు బాబు, రాంబాబు కమటం వెంకటేశ్వర్లు శబరినాథ్, జక్కంపూడి వెంకటేశ్వర్లు విట్టా శ్రీను నాగయ్య, రమేష్ సులోచన విశ్వనాథం, బొడ్డు లక్ష్మీనారాయణ బాలశౌరి రమణ, మొగిలి శ్రీను, మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడి, అధ్యక్షతన పాలాభిషేక కార్యక్రమం



**తొలిసమయం, ఇల్లందు.మే, 02.**
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య మరియు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం కార్యక్రమం చేయడం జరిగినది కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగినది కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయం బీసీ కుల గణన తెలంగాణ వ్యాప్తంగా మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని కుల గణన నిర్వహిం చడం జరిగింది. ఏదైతే తెలంగాణలో బీసీ కులగనన నిర్వహించామో అదే రీతిగా దేశవ్యాప్తంగా జరగాలని ప్రతిపక్ష నాయ కులు రాహుల్ గాంధీ గారు పార్లమెంట్లో పలుమార్లు అధికార పక్షాన్ని నిలదీయడం జరిగింది. చివరకు బిజెపి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా ఈ కులగననను నిర్వహించడానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్రం మెడలు వంచి ఇంతటి విజయం సాధించిన మన అధినాయకుడు రాహుల్ గాంధీ , రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చిత్ర పటాలకి ఈరోజు ఇల్లందు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, పట్టణ మండల కార్యదర్శిలు జాఫర్, కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వార రవి, సయ్యద్ ఆజాం, అంకపాక నవీన్, ఉపాధ్యక్షులు సైదా మియా, ఐఎన్టీయూసీ నాయకులు మహబూబ్, నందకిషోర్, వచ్చా వెంకన్న, 24 వార్డుల ముఖ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, మహిళా కమిటీ, బూత్ కమిటీ, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ ఓదార్పు

## నష్టాన్ని భర్తీ చేయలేముగానీ, అండగా ఉంటాం

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్ - రూ.53,000ల ఆర్థిక సాయం అందజేత



**తొలిసమయం కొత్తగూడ మే 2 /**
తీవ్ర విషాదంలో మునిగిన దుర్గారం గ్రామంలో జంగా మౌనిక, జంగా నవ్యలతలు జరిగిన రోడ్డు ప్రమాదంలో బలైపోవడం కుటుంబాలను కన్నీటి లోతుల్లోకి నెట్టేసింది. ఈ ఘటన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బాధిత కుటుంబాలకు మానసిక అండగా నిలిచి. ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్ నేతృత్వంలో బాధిత కుటుంబాలకు పరామర్శించారు.పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను కంటతడి ఆపుతూ విన్న నాయకులు, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. “ఈ నష్టాన్ని ఏదీ భర్తీ చేయదు, కానీ కుటుంబానికి అండగా ఉంటాం” అంటూ రూ.53,000ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో దేశిడి శ్రీనివాస్ రెడ్డి, బానోత్ నెహ్రూ, ఢిల్లీ మోహన్ రావు, గజ్జి కొమురెల్లి, గూగులోత్ సురేష్, బోళ్ల అనిల్, ఎంపీటీసీ లింగన్న, బండిశివ, బిరెల్లి శ్రీధర్, పత్తిపాక వెంకన్న చారి తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళ నవ తేజస్వినికి రాష్ట్రస్థాయి విజయం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందనలు



**తొలి సమయం తొర్రూరు మే 2**
తొర్రూరులోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో చదువుతూ 10వ తరగతిలో 588/600 మార్కులు సాధించి అద్భుతమైన విజయం సాధించింది. జనగాం జిల్లా కొడకండ్ల మండలం రేగులా గ్రామానికి చెందిన మహంకాళ నవ తేజస్విని ఈ మార్కులతో ఆమె మహబూబాబాద్ జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించగా, రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంక్‌ను సాధించి తన ప్రతిభను చాటింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందిస్తూ..మహంకాళ నవ తేజస్వినికి నా హృదయపూర్వక అభినందనలు. ఆమె సాధించిన ఈ ఘనత జిల్లాకు గర్వకారణం. గ్రామీణ ప్రాంతంలోని ఓ విద్యార్థిని ఇటువంటి రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడమంటే అది కృషి, పట్టుదల, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం కలగలిపిన ఫలితం..ఇది యువతకు ప్రేరణగా నిలుస్తుంది. నవ తేజస్వినిలాంటి విద్యార్థులకు ప్రభుత్వ సహకారం, మరింత ఉత్తమ విద్యావకాశాలు అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత విద్యలోను, జీవితంలోను పెద్ద విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను,” అన్నారు..ఈ విజయాన్ని పురస్కరించుకొని తేజస్వినిని శాలువాతో సన్మానించేందుకు స్కూల్ యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. స్థానిక ప్రజలు, నాయకులు, బంధువులు, స్నేహితులు తేజస్వినికి అభినందనలు తెలియజేశారు..

# కుల గణన నిర్ణయం తీసుకున్న మోడీ చిత్రపటానికి పలాభిషేకం

## దేశ ప్రధాని నరేంద్ర మోడీ చారిత్రకమైన నిర్ణయం

### పెద్దవంగర మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్





**తొలి సమయం తొర్రూరు మే 2**
పెద్ద వంగర మండలంలోని స్థానిక అంబెడ్కర్ చౌరస్తా వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన భాజపా జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న కుల గణన నిర్ణయం దేశ చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగినది అని ఈ నిర్ణయం ఆధారంగా ఎస్సీ ఎస్టీ బీసీ పేద మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ పరంగా కాకుండా విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో కూడా ప్రాధాన్యత పెరుగుతుందని వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని అన్నారు అంతేకాకుండా కేవలం రెండు శాతం ఉన్న అత్యధిక ధనవంతుల నుండి దేశం మధ్య తరగతి ప్రజల చేతులలో పాలించబడి ప్రపంచంలోని అత్యంత బలీయమైన శక్తిగా ఎదుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తలారి సోమయ్య బొచ్చు సురేష్ యాదవ్ మండల నాయకులు జాటోత్ శెంకర్ వెంకన్న షోషల్ మీడియా కో కన్వినర్ కట్టొజ్ భాస్కర్ బూత్ అధ్యక్షులు బొట్టు మంచి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు మే 2**
తొర్రూరు మండలంలోని కాంటాయపాలెం రోడ్డులోని ఎంఎస్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.యువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరం. ఆటల ద్వారా కేవలం ఆరోగ్యం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు కూడా పెంపొందుతాయి. ఈ క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుతో స్థానిక యువతకు క్రీడల పరంగా ఒక మంచి వేదిక లభించింది. యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఇది ఉపయోగపడాలి. గ్రామీణ స్థాయిలో కూడా క్రీడలకు ప్రోత్సాహం కల్పించడం మా లక్ష్యం..భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని క్రీడా వేదికలు ఏర్పాటు చేయడమే కాకుండా, యువతకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు మేము కృషి చేస్తాము, అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పలువురు నాయకులు, యువత, అభిమానులు పాల్గొన్నారు..

# మౌనిక నవ్యలత కు మెపా ఘన నివాళి




**తొలిసమయం కొత్తగూడ మే 02/**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన జంగ మౌనిక, జంగ నవ్యలత ముదిరాజ్‌లకు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) తెలంగాణ తరపున ఘన నివాళులు అర్పించారు.మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూరి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బుల్లెట్ వెంకన్న, మహబూబాబాద్ జిల్లా మరియు కొత్తగూడ మండల నాయకులు అల్లాడి రాజు ఆధ్వర్యంలో దశదినకర్మ సందర్భంగా గ్రామాన్ని సందర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఎల్లయ్య, రాధిక, సంపత్, ఎలేంద్రలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా పూరి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, "పిల్లల భవిష్యత్తులో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం. ఎదుగుతున్న వయస్సులో పిల్లలపై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం మరింత ఉంది," అని తెలిపారు. మౌనిక, నవ్యలత మరణం తీరని లోటుగా పేర్కొన్నారు.రాష్ట్ర నాయకుడు బుల్లెట్ వెంకన్న మాట్లాడుతూ, "కొత్తగూడ మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ముదిరాజ్ సమాజ ఐక్యత కోసం ప్రతిఒక్కరూ చొరవ చూపాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రతి తల్లి తండ్రి తమ పిల్లల ప్రవర్తన, భద్రతపై శ్రద్ధ పెట్టాలి," అని సూచించారు.మండల నాయకుడు అల్లాడి రాజు మాట్లాడుతూ, "రానున్న రోజుల్లో మండలంలోని ప్రతి గ్రామంలో విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. అందులో ముదిరాజ్ సంఘం అందరి భాగస్వామ్యం అవసరం," అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పెండ్యాల కృష్ణ, దుండి అశోక్, జెట్టి వెంకన్న, బోయినీ సుధాకర్, జంగ సదానందం, జంగ మోహన్, బోనగిరి బిక్షం, చింతకాయల నర్సయ్య, జంగ రామస్వామి, మురళి, గొర్రె వంశీ, ముత్యం శివ తదితరులు పాల్గొన్నారు.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సు

**నిర్వహణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**తొలి సమయం వరంగల్ మే 2**
భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు అడుగులు కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు అడుగుల లోపు కట్టేలా చూడాలని అన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు .ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టె కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారత సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు.మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, 4680 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతున్నారని, దీనికి సంబంధిం చిన శాఖల వారితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశామని, విద్యార్థులకు సరిపోవు బయోమెట్రిక్ పరికరాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లను ఏర్పాటు చేశామన్నారు, పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ వీడియో సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రవీందర్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి శ్రీనివాసులు, నడికూడ తహసీల్దార్ నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పోలీసు శిక్షణ కళాశాల వరంగల్ మాంనూర్ క్యాంప్

**తొలి సమయం వరంగల్ మే 2**
వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం లోని పోలీస్ శిక్షణ కళాశాల లో, ప్రిన్సిపాల్ శ్రీమతి పూజ ఎస్పీ గారు, ముగింపు శిక్షణ కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా విచ్చేసారు.ప్రజాపిత బ్రహ్మ కుమారి సంస్థ నుంచి సిస్టర్ పాజిటివ్ థింకింగ్ గురించి మరియు మెడిటేషన్ చేయడం వల్ల మానసిక ఆరోగ్య విషయం గురించి మరియు మీ కుటుంబ సభ్యులకు అంతా మంచి సమయం గడపాలని,సంతోషం, ప్రేమ మరియు సేవ భావం కలిగి ఉండాలనిచరిత, కల్పన, రవీందర్ నాథ్, గారిచే, మెడిటేషన్ గూర్చి చక్కగా వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డీ ఎస్పీ శ్రీ వెంకటేశ్వర రావు, భిక్షపతి, ఆర్. ఐ, శ్రీ చంద్రశేఖర్,మహేష్, కాశి రామ్, నవీన్, సి ఎల్ ఐ శ్రీ సుధాకర్, అశోక్, ఏ.ఓ. శ్రీమతి కల్పన, అధికారులు పి అర్ ఓ, రామాచారి ఫోటోగ్రాఫర్ తాహిర్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట

**ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కోరం కుటుంబ సభ్యులు**



**తొలిసమయం, ఇల్లందు.మే 02.**
ఇల్లందు నియోజకవర్గం,టేకులపల్లి మండలం,కోయగూడెం గ్రామం నందు ఘనంగా నిర్వహిస్తున్నటువంటి గ్రామ దేవతల (బొడ్రాయి, ధ్వజ స్థంభం,ఆంజనేయ స్వామి,ముత్యాలమ్మ,) విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రారంభం సందర్భంగా నేడు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య బిలక్ష్మీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్‌బిఉమా దంపతులు పాల్గొని వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీకి పాలాభిషేకం

**కుల గణన నిర్ణయానికి మద్దతుగా కొత్తగూడలో కార్యక్రమం**



**తొలిసమయం కొత్తగూడ మే 02/**
స్థానిక మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీకి బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం జనగణనలో కుల గణనను చేర్చాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని కొత్తగూడ బీజేపీ హర్షిస్తోంది అన్నారు.ప్రధాని మోడీ ఈ కులగణనను శాస్త్రీయంగా నిర్వహించబోతున్నట్లు చెప్పడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. ఈ చర్య అణగారిన వర్గాల అభివృద్ధికి బంగారు బాటలు వేసే అవకాశంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు మోడీ కులగణనపై వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంనిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేపై విమర్శలు వచ్చిన తీరును గుర్తు చేస్తూ, కేంద్రం చేపట్టనున్న జనగణనతో రాష్ట్ర సర్వే లోపాలు బహిర్గతమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు తోటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, బోడ నవీన్ నాయక్, వాసం సారయ్య, మామిడి యకయ్య, గంగాపురం భిక్షపతి, హరిలాల్, సిరబోయిన యకయ్య, అనిల్, వజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ దేశాల సుందరీమణుల వరంగల్ సందర్శనకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి




**తొలి సమయం వరంగల్ మే 2**
హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదహనుమకొండ: ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన వరంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన వరంగల్ సందర్శన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇతర అధికారులతో సందర్శన ఏర్పాట్లు, భద్రత, పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి హనుమకొండ హరిత కాకతీయ హోటల్ కి చేరుకుంటారని, అక్కడ వారికి స్వాగతం, బతుకమ్మ ఆట పాట కార్యక్రమం ఉంటుందన్నారు. వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు. హరిత కాకతీయ నుండి వేయి స్థంబాల దేవాలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు. అక్కడ ఫోటో షూట్, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి , పోలీస్, పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు. చారిత్రక వేయి స్థంభాల దేవాలయం సందర్శన అనంతరం ఫోర్ట్ వరంగల్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆ తదుపరి హరిత కాకతీయ కు చేరుకుని డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్ జోన్ డీసీపి అంకిత్ కుమార్, ఏఎస్పీ మనన్ భట్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, పర్యాటకశాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి



**తొలి సమయం వరంగల్ మే 2**

ఈ నెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్ష పై అభ్యర్థులకు పలు సూచనలు చేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యహనుమకొండ: ఈ నెల 4వ తేదీన(ఆదివారం)నీట్ పరీక్ష జరగనుందని, పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.నీట్ పరీక్ష నిర్వహణకు హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు, వరంగల్ పరిధిలో 1పరీక్షా కేంద్రాన్ని కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులు ప్రవేశించేందుకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు అనుమతిస్తారని పేర్కొన్నారు. నియమిత సమయం దాటిన తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేనందున అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష గదికి వెళ్లే ముందు బయోమెట్రిక్ అటెండెన్స్, రిజిస్ట్రేషన్, తనిఖీ ప్రక్రియ ఉంటుంది కాబట్టి మధ్యాహ్నం1:30 లోగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డులో ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అడ్మిట్ కార్డుకు అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అప్డేటెడ్ ఆధార్ కార్డును తీసుకురావాలన్నారు. లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐడి ప్రూఫ్ ను అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి తీసుకురా వాలన్నారు. దివ్యాంగులు ధ్రువీకరించిన సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు పెన్సిళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు పెన్నులను అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య వెల్లడించారు.

# జె.ఎన్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**తొలి సమయం వరంగల్ మే 2**




విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభోత్సవానికి శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి లివరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ఆ దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చదువుతో పాటు ఆట, పాటలను నేర్చుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు కోసం లక్ష్యాన్ని నిర్ణయించుకోవలంటే ఇదే సరియైన వయసు అని ఎంపీ పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలంటే విద్యార్థులు కష్టపడి చదవాలని, ఫోన్, టీవీలలో పిచ్చి పిచ్చి షో లు చూసి చెడు మార్గానికి ఆకర్షితులు కావద్దని ఎంపీ స్పష్టం చేశారు. పుస్తకాలు చదువుతూ విజ్ఞానం పెంపొందించుకోవాలని ఎంపీ పిలుపునిచ్చారు. క్రీడలతో మానసికంగా దృఢంగా ఉంటారని చదువుల్లో మరింత రాణిస్తారని చెప్పారు. క్రీడలను, క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్టేడియాల అభివృద్ధికి నిధులను కేటాయిస్తుందని ఎంపీ తెలియజేశారు.అనంతరం సీఎం కప్ విజేతలకు ఎంపీ మెడల్స్ అందజేశారు.అనంతరం మేడే సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక దృఢత్వంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వాటిని జయించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఎంపీ బాల్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులు ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అజిత్ ఖాన్, %ఞూ% అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సేవలు అనిర్వచనీయం

**తొలి సమయం వరంగల్ మే 2**

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కాగా కార్మిక మాసోత్సవాల్లో భాగంగా మే 2వ తేదీన బాలస ముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రోజున కాకతీయ హమాలీ సంఘం కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూవస్తువుల సరఫరాలో హమాలీ కార్మికులు కీలక భూమిక పోషిస్తారు హమాలీల శారీరక శ్రమతోనే ప్రజలందరికీ వస్తువులు అందుతున్నాయని వివరించారుహమాలీల శ్రమ తగ్గ వేతనాలు అందడం లేదని, హమాలీలు అసంఘటితమై ఉన్నారని అన్నారు వారు సంఘటితం అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు.హమాలీలను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకొచ్చి, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్‌లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు.హమాలీ అడ్డాల వద్ద మున్సిపల్ అధికారులు కనీస వసతులు కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా హమాలీలు వ్యాపార సంస్థల యాజమాన్యాలు కూలీ తక్కువ ఇస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇంకా పలు సమస్యలను వినయ్ భాస్కర్ గారి దృష్టికి తీసుకొచ్చారు.హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమ అనంతరం కాకతీయ హమాలీ సంఘం సభ్యులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాకతీయ హమాలీ సంఘం అధ్యక్షులు



లింగన్న, ఉపాధ్యక్షులు సిహెచ్ కుమార్, ఎల్ కుమార్, జి సదయ్య, ఆర్ శ్రీను, సభ్యులు ఎన్ శంకర్, ఎన్ రాజేష్, వీ రవి, దామెర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి,ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానం

**స్ఫూర్తి కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం టాపర్లకు దావత్ ఏర్పాటు చేసి వారితో భోజనం చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



**తొలి సమయం వరంగల్ మే 2**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాల్లోని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు, అదేవిధంగా ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్లో బుధవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది.వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో పరీక్షల పట్ల భయం పారద్రోలి ప్రోత్సహించుటకు గాను ప్రత్యేకంగా రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దావత్ ఇస్తానని చెప్పిన క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ అభినందన సభలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్ చేసిన అనంతరం విద్యార్థులను జ్ఞాపికలు, శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ టాపర్లు, వారి తల్లిదండ్రులు అసాధారణమైన ప్రతిభ కనబడుచుటకు కష్టపడి సాధించిన లక్ష్యం, అనుభవాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందించవలసిన సాయం తప్పకుండా అందిస్తామని పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సహిస్తూ వాళ్ళను ఉన్నత శిఖరాలకు చేరుకొనుటకు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పిల్లలకు భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొనుటకు జిల్లాలో రిటైర్డ్ హెడ్మాస్టర్లు, అపార అనుభవం కలిగిన వారితో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించినందున 10వ తరగతి ఉత్తీర్ణత లో గతంలో కంటే మెరుగైన ఫలితాలు తీసుకు రాగలిగామని అన్నారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని, జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని అన్నారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి డిఇఓ జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి వివిధ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ



**తొలి సమయం వరంగల్ మే 2**

వరంగల్ జిల్లామహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలోసఖి సెంటర్ సేవలు, మహిళల హక్కులు చట్టాలపై, బాల్య వివాహాలపై, బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం రాయపర్తి మండలంలోని కొండాపూర్ గ్రామంలో %ఞూ% మీటింగ్ నందు మహిళా సంఘాల సభ్యులతో మరియు వృద్ధులతో సఖి సెంటర్ వరంగల్ వారు మరియు చైల్డ్ హెల్ప్ లైన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు పాల్గొని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా సఖి సెంటర్ కేస్ వర్కర్ స్వప్న, చైల్డ్ హెల్ప్ లైన్ నుండి కేస్ వర్కర్ మౌనిక, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి ఔట్ రీచ్ వర్కర్ శ్వేత గారు మాట్లాడడం జరిగింది. మహిళా, శిశు,దివ్యాంగుల,వయోవృద్ధులశాఖ అధ్వర్యం లో పైన తెలిపిన మూడు విభాగాలు పనిచేస్తాయని ,మహిళలకు మరియు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని మరియు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది.అలాగే వృద్ధులకి సమస్య ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567 కి కాల్ చేయాలని తెలిపారు. బాలల కార్మికత, బాల్యవివాహాల నిరోధక చట్టం, %జూశీంఎశీ% చట్టం, పిల్లల దత్తత వంటి వాటిపై చైల్డ్ హెల్ప్ లైన్ మాట్లాడడం జరిగింది. ఇలాంటివి ఏమైనా కొండాపూర్ గ్రామంలో జరిగితే మా దృష్టికి తీసుకురావాల్సిందిగా తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో VOA శ్వేత, గ్రూప్ సభ్యులు మరియు వృద్ధులు పాల్గొన్నారు.

# ఈ నెల 4న నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

**జిల్లాలో (1) పరీక్షా కేంద్రం జవహర్ నవోదయ మామునూరు పరీక్ష రాయనున్న 240 అభ్యర్థులు .**

**పరీక్ష సమయం మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు**

**పరీక్ష కేంద్రాలలోనికి అనుమతి ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:30 వరకు**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**తొలి సమయం వరంగల్ మే 2**

ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. పోలీస్, విద్య, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, పోస్టల్, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ, చేయనున్న ఏర్పాట్లు, భద్రత, తదితర అంశాలను గురించి కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన జరిగే నీట్ పరీక్ష జిల్లాలో జవహర్ నవోదయ మామూనూరు ఒక పరీక్షా కేంద్రంను కేటాయించడం జరిగిందని, పరీక్షను 240 మంది అభ్యర్థులు రాయనున్నారని అన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 అనుమతిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కోరారు. 1:30 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని, ఆ తరువాత పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరని పేర్కొన్నారు. ఈ పరీక్ష 4వ తేదీన (ఆదివారం)మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00గంటల వరకూ జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ హాజరు, పరీక్షా కేంద్రాల వద్ద




పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకొంటున్నట్లు. పరీక్ష రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తమ వెంట తీసుకురావద్దన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో లేటెస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని, అదనంగా మరొక ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా అభ్యర్థులు లేటెస్ట్ ఫోటో ఉన్న ఐడి ప్రూఫ్ లను తెచ్చుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఇల్లందు ఏరియాలో 2.56 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

**తొలిసమయం, ఇల్లందు.మే, 02.**




ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత ఏరియా జిఎం కృష్ణయ్య వెల్లడించారు.ఏప్రిల్-2025 నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.10 లక్షల టన్నులకు గాను 2.56 లక్షల టన్నుల బొగ్గు తీసి 82 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.42 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.36 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా 0.33 ఆర్ సి హెచ్ పి ద్వారా ఇల్లందు ఏరియాలో మొత్తం 2.11 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ నెలలో 37 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని తెలిపారు అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 50.0 లక్షల టన్నులకు గాను 2.56 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందన్నారు. రక్షణతో, క్వాలిటీతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషిచేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జిఎం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# కోయ పున్నెం ధర్మప్రచారక్, ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త

# "చుంచు రామకృష్ణ డిఇతో తొలి సమయం ముఖాముఖి"

ఈ దేశ మూల వాసులైన ఆదివాసీ తెగల ఆస్తిత్వం,5వ షెడ్యూల్ లోని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఆదివాసీ చట్టాల అమలు,సంస్కృతి పరిరక్షణ కోసం గత 8 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రయాణం మొదలు పెట్టి, 5 రాష్ట్రాల్లోని ఆదివాసీ తెగల ఐక్యత కోసం, ప్రజాస్వామ్యయుత పోరాటం కోసం, ఆదివాసి సాంస్కృతిక చైతన్యమే పోరాట రూపంగా ఎంచుకున్న ఆదివాసి 9 తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మం ప్రచారక్, చుంచు రామకృష్ణ డి ఇ , ట్రాన్స్ కో తో తొలి సమయం ఎడిటర్ వి. అయోధ్య రామయ్య "ముఖాముఖి కార్యక్రమం"



**తొలి సమయం: బాల్యం, విద్యార్థి దశ, ఉస్మానియా యూనివర్సిటీ కాలం నాటి అనుభవాలు ఏమిటి? ఎలా ఉన్నాయి.**

**చుంచు రామకృష్ణ:** బాల్యంలో నేను పుట్టిన కులం పేరు ,పుట్టిన ఊరు , దాద నానమ్మ, తాత అమ్మమ్మ, దగ్గరి రక్త సంబంధీకులు తప్ప పెద్దగా పుట్టిన జాతి సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన లేదు, ఇంటర్ మీడియట్ కాలంలో మాత్రం మా కోయల ( దొరసుట్టపోల్లం అని మా అమ్మమ్మ చెప్పేది ) గట్టు, గోత్రం, జాతి ఇలవేల్పు సమ్మక్క, ఇంటి వేల్పు ఎర్రమారి( ముసలమ్మ) తప్ప, ఆదివాసి తెగలు ఎన్ని, వాటి సంస్కృతి ఏమిటి అని, పెద్దగా అవగాహన లేని పరిస్థితి ఆనాడు.

**తొలి సమయం : విద్యార్థి ఉద్యమాల్లో, ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ అనుభవాలు ఏమిటి?**

**చుంచు రామకృష్ణ :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి లో ప్రాథమిక విద్యాభ్యాసం, అనంతరం ఖమ్మంలో ఇంటర్మీడియట్ ఆడుతూ పాడుతూ చదివిన అనంతరం, ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్నపుడు నాకు కొంత సామాజిక అవగాహన వచ్చింది. ముఖ్యంగా జాతీయవాద భావజాలం వైపు ఆకర్షణకు అయ్యాను. అదే సమయంలో ఉస్మానియా జాతీయ వాద విద్యార్థి సంఘు నాయకులతో కలిసి పని చేయడం వల్ల ఒక క్రమశిక్షణ, సైద్ధాంతికంగా ఒక లక్ష్యం కోసం ఎలా పోరాడాలి అని ఒక ఆలోచన కలిగి తుపాకి AK 47 కంటే కలమే గొప్పదని భావించి ఆనాడే RK76గా మార్పు సంభవించింది.

**తొలి సమయం : ఉస్మానియా యూనివర్సిటీలో , మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఏమైనా స్ఫూర్తిని పొందారా..**

**చుంచు రామకృష్ణ:** నేను చదువుకున్న, విద్యార్థి ఉద్యమ ఓనమాలు నేర్చుకున్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమానికి ఉద్యమం కేంద్రంగా పనిచేయడం చూసి, నేను పనిచేస్తున్న విద్యుత్ శాఖ ట్రాన్స్ కో లో మలి దశ ఉద్యమం లో మొదటిగా వరంగల్ కేంద్రంగా విద్యుత్ జాక్ ఏర్పాటు చేయడంలో భాగస్వామ్యం కావడం, ఆ తరువాత దాన్ని రాష్ట్ర స్థాయి టీ జాక్ గా నిర్మాణం చేయడంలో, ఆనాటి విద్యుత్ రంగ నిపుణులు రఘు గారి నాయకత్వంలో రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ద ఎత్తున నిరంతర ఉద్యమాలు చేయడం , మరో పక్క పార్టీల రాజకీయం పోరాటం, సబ్బండ వర్గాల సాంస్కృతిక పోరాటం ద్వారా 2014 లో తెలంగాణ రాష్ట్ర వచ్చిన విషయం అందరికీ తెలుసు. ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రం రావడానికి సాంస్కృతిక ఉద్యమ రూపం తెలంగాణ సాధనలో ఒక ముఖ్యభూమిక పోషించింది. తెలంగాణ సమాజాన్ని ఆట పాటలు,ధూమ్ ధాం ప్రదర్శనలు, సంప్రదాయ బతుకమ్మ పండుగల ప్రదర్శనలతో తెలంగాణ సమాజం లోని అన్ని వర్గాలను, కులాలను,మతాలను ఒక్కటి చేసి, రాష్ట్ర సాధనకు దారి సుగమం అయింది. ఆ సాంస్కృతిక ఉద్యమ రూపమే, నాజాతి కోసం చేయబోయే పోరాటం కోసం నా మదిలో ఒక స్ఫూర్తిని పాదు కొల్పింది.అదే స్ఫూర్తితో నేను నా జాతి ఆదివాసీ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, ఆదివాసి తెగల సాంస్కృతిక చైతన్యమే గీటు రాయి అనుకుంటున్నాను



ఎడిటర్ :వి అయోధ్య రామయ్య

వాస్తవమే!గమ్యం గమనం!!

**తొలి సమయం: మలి దశ తెలంగాణా ఉద్యమం అనుభవాలు మీకేమి. నేర్పాయి**

**చుంచు రామకృష్ణ :** ఒక న్యాయమైన, ధర్మమైన సమస్య పరిష్కారం కోసం మడమ తిప్పకుండా నిస్వార్థంగా లక్ష్యం కోసం పనిచేస్తే సాధ్యం కానిది ఏదీ ఉండదు అనే తెలంగాణ ఉద్యమమే నాకు ప్రేరణగా నిలిచింది, దాని స్ఫూర్తితోనే గత 8 ఏళ్లుగా కొనసాగుతున్నాను.

**తొలి సమయం:..తెలంగాణ ఉద్యమంలో పొందిన ప్రేరణ ఆదివాసీ తెగల ఆస్తిత్వం, సంక్షేమం కోసం ఒక విద్యుత్ అధికారిగా మీకు ఎలా సాధ్యం అవుతుంది, అంతటి దీక్షా,దక్షతలు మీకు సాధ్యమేనా!**

**చుంచు రామకృష్ణ :** 9 డిసెంబర్ 2017 సరూర్ నగర్, హైదరాబాద్ లో లక్షలాది ఆదివాసి 9 తెగల ప్రజలను మొదటి సారి ఒక మహా ర్యాలీ లో రాష్ట్ర రాజధాని నడిబొడ్డున చూసాను. ఆదివాసీలు కోల్పోతున్న హక్కులు, చట్టాల అమలు , జాతి ఆస్తిత్వం గురించి ప్రత్యక్షంగా ఆదివాసీ ఉద్యమ కారులు, మేధావుల మాటలు విన్నాను. అయితే 1969 లో మొదలైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం 6 దశబ్దాలుగా సాగింది, చివరకు సమైక్యవాదుల చెర నుండి సబ్బండ వర్గాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేసుకున్నాం. అదే స్ఫూర్తి తో నా జాతిని జాగృతి చెయ్యాలి అనే ఆలోచనకు అంకురార్పణ ఆ రోజే జరిగింది..

**తొలి సమయం: 2017 డిసెంబర్ 9 సరూర్ నగర్ ఆదివాసి మహాసభ లో పాల్గొని స్ఫూర్తిని పొందాక, మీ జాతి కోసం చేసిన మొదటి కార్యక్రమం ఏమిటి?**

**చుంచు రామకృష్ణ :** అన్ని డిపార్ట్మెంట్ ఆదివాసీ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమన్వయంతో ఉత్తరాది రాష్ట్రాల నుండి వలస వచ్చి, చట్ట బద్దత లేకుండా రిజర్వేషన్ ఫలాలను అనుభవించడాన్ని అరికట్టాలని , సుప్రీంకోర్టులో 2018 లో ఆధార్ సొసైటీ ద్వారా న్యాయం పోరాటం మొదలుపెట్టి, ఆనాటి ఉద్యమ నాయకుడు, ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ సోయం బాపురావు దాదా ఆధ్వర్యంలో 9 డిసెంబర్ 2019న ఢిల్లీ రాంలీలా మైదానంలో లక్షలాది మంది ఆదివాసులతో ప్రజా పోరాటం విజయవంతం చేయడం కోసం, దాదాపు 2 నెలలకు పైగా రాష్ట్రంలోని అన్ని ఆదివాసీ తెగల ప్రాంతాలను జోడాయాత్ర ద్వారా తిరిగి, తదనంతరం దేశ ప్రధాని మోడీ గారిని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారిని, హోం మంత్రి , సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి రాజకీయ పోరాటంలో కూడా భాగస్వామ్యం కావడం జరిగింది.

**తొలి సమయం: ఆదివాసీల ఐక్యత కోసం మీరు ఎలాంటి ఉద్యమ రూపాన్ని ఎన్నుకున్నారు? ఆ రూపం ద్వారా ఆదివాసీలను ప్రభావితం చేశారా?**

**చుంచు రామకృష్ణ:** నిద్ర హారాలు లేకుండా, ఒక పక్క విద్యుత్ అధికారిగా పనిచేస్తూ.. ఏ కొద్ది సమయం దొరికినా,కుటుంబం,పిల్లలతో హయిగా గడుపడాన్ని తృణ ప్రయంగా భావించాను, సెలవులు అయిపోతున్న, ఉన్న సాలరీ సెలవుల కోసం కట్ అయిపోతున్నా కాని, ఆదివాసీల అస్తిత్వమే, సంక్షేమమే ద్యాస, శ్వాసగా గత 8 ఏళ్లుగా పనిచేస్తున్నాను. రాష్ట్రంలోని అన్ని ఆదివాసి ప్రాంతాలను అటు అశ్వారావుపేట నుండి ఆదిలాబాద్ ,ఇటు భద్రాద్రి నుండి నల్లమల వరకు గల తొమ్మిది ఆదివాసి తెగలను సమన్వయం చేసుకుంటూ ప్రతి సెలవు, ప్రత్యేక సెలవు రోజుల్లో సుడిగాలి పర్యటన చేస్తున్నాను. ఆదివాసి తెగల సంస్కృతి మరియు దేవతల క్షేత్రాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ మరింత అదనపు శక్తిని కూడగట్టుకుని, మనసా, వాచా, కర్మనా అదే తోవ్వలో పయనిస్తూ, అంతిమంగా సూర్య చంద్రులు ఉన్నంత వరకు నా ప్రతి అడుగు నా జాతి ఆస్తిత్వం కోసమే పయనిస్తుండటం వల్ల 9 ఆదివాసీ తెగల ప్రజలలో ఒక ప్రత్యేక మైన గుర్తింపు పొందగలిగాను.నా నిస్వార్థ సేవ ను వారు గుర్తించగలిగారు.

మిగితా 6వ పేజిలో



**తొలి సమయం : సాంస్కృతికంగా ఆదివాసి తెగలను ఐక్యం చేయాలనే లక్ష్యంతో మీరు ఎంచుకున్న ఈ మార్గంతో ఆదివాసీ 9 తెగల సమన్వయం ద్వారా మీ జర్నీలోని ముఖ్యమైన అంశాలు ఏమిటీ?**

**చుంచు రామకృష్ణ:** పాపికొండల కొండరెడ్డి ప్రజలు, నల్లమల చెంచుల పరామర్శతో మొదలైన నా జర్నీ లేదా సాంస్కృతిక చైతన్య పోరాటం, సమ్మక్క తల్లి అనుగ్రహంతో 108 కోయతుర్ ఇంటి వేల్పుల గద్దెల ప్రత్యక్ష దర్శనంతో చిరుమల్ల కేంద్రంగా ఫిబ్రవరి 2023లో మొదటిసారి కోయత్తుర్ తెగ ఇంటి వేల్పుల సమ్మేళనం, దాదాపు 124 పైగా చత్తీస్గడ్ ,ఒడిస్సా ,ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన ఆనల్ పెన్ పడగ డాలు గుడ్డల వెదురు కర్రలతో నిర్వహించడం జరిగింది. నా లక్ష్యం నేను పుట్టిన జాతి సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం, కనుమరుగవుతున్న ఆదివాసి తెగల జాతుల కోసం పోరాడాలని అదే తన జీవిత లక్ష్యం గమ్యం అనే దృఢత్వం నాలో బీజాలు పడడానికి కారణం సరూర్ నగర్ 2017 లో ఆదివాసి లక్షలాది మందితో జరిగిన ర్యాలీ..

**తొలి సమయం: ఇప్పటివరకు ఎన్ని రాష్ట్రాల్లోని ఆదివాసీ తెగల దేవతల క్షేత్రాలను దర్శించారు . ఏ కార్యక్రమాలు వారిని ఏకం చేస్తాయని మీరు గ్రహించారు.**

**చుంచు రామకృష్ణ:** తెలంగాణ రాష్ట్రం దాటి గత ఐదు సంవత్సరాలలో కోయతుర్ వేల్పుల గద్దెలతో పాటు, గొండ్వానా రాజ్య నలుదిక్కు శక్తి కేంద్రాలైన తూర్పున ఒడిశాలోని మన్నెంకొండ ముత్యాలమ్మ, ఉత్తరాన ఛత్తీస్గఢ్ లోని దంతేవాడ దంతేశ్వరి, దక్షిణాన మన తెలంగాణాలోని మేడారం సమ్మక్క , పడమర ఆదిలాబాద్, మహారాష్ట్ర సరిహద్దు లోని కోట పరందోల్ రాయితడి జంగు భాయి మాతల దర్శనం చేసుకున్నాను. అదే విధంగా ఈ మధ్యనే నా జాతి మొదట ఆవిర్భవించి, ఆదివాసీ ధర్మ గురు శ్రీ పహాండి పారీ కుపార్ లింగో బోధించిన కోయ పున్నెం ధర్మ మార్గంలో ప్రయాణం మొదలుపెట్టిన ఆధ్యాత్మిక క్షేత్రం కచార్గడ్ గుహల సందర్శన చేసాను. వీటన్నింటినీ దర్శించిన తర్వాత ఆధ్యాత్మికత కార్యక్రమాల ద్వారానే ఆదివాసీ తెగలు ఐక్యత సాధిస్తామని నమ్మి, ఈ మార్గంలో ప్రయాణిస్తున్న పెద్దలతో కలిసి,ఆ దిశగా జాతిని జాగృతం చేస్తున్నాను.

**తొలి సమయం: నీ ప్రయాణం మొత్తంగా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇంత పెద్ద సంకల్పాన్ని వ్యక్తిగతంగా చేయడం సాధ్యం కాదు, కనుక ఆదివాసి అస్తిత్వం మనుగడ సంక్షేమం కోసం సాంస్కృతిక ఉద్యమ రూపాన్ని కొనసాగించడానికి, వ్యవస్థగత కార్యాచరణ కోసం ఏమైనా నిర్ణయం చేసారా..**

**చుంచు రామకృష్ణ :** అవును దాని కోసం ఒక ప్రణాళిక సిద్ధం చేశాను .నాలుగు దిక్కులుగా ఉన్న ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక రూపాలు. జాతరలను ప్రత్యక్షంగా చూశాను. ఇంత గొప్ప సంస్కృతి సంప్రదాయాలు ప్రాచీన ప్రకృతి పూజా విధానం కలిగిన ఆదివాసి తెగల కోయతుర్ పున్నెం ధర్మ ప్రచారం మరియు 5 వ షెడ్యూల్ రాష్ట్రాల్లోని మిగిలిన ఆదివాసి తెగల దేవతల క్షేత్రాల అభివృద్ధి ద్వారా ట్రైబల్ టూరిజం పెరుగుతుందని తద్వారా నిరుద్యోగ ఆదివాసీ యువతకు, స్వయం సహాయక మహిళా సంఘాలకు ఉపాధి లభిస్తుందని ఇప్పటికే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు “ఆదివాసి ధార్మిక పరిషత్తు” ఏర్పాటు ఆవశ్యకత గురించి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఆదివాసీ ధార్మిక పరిషత్ లేదా ఆదివాసీ తెగల సాంస్కృతిక వికాస కేంద్రాలు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే దిశగా బలమైన ప్రయత్నం ఆదివాసీ 9 తెగల పెద్దలను, రాజకీయ నాయకులను కలుపుకుని చేస్తున్నాము.

**తొలి సమయం: ఆదివాసీలు పోషక ఆహార పదార్థాలు లేక పోవడం వలన వ్యాధుల బారిన పడుతున్నారు , కొన్ని తెగలు చనిపోతూ.. అంతరించి పోయే దశలో ఉన్నారు, అటువైపు కూడా మీరు ఆహారం, ఆరోగ్యం అనే కార్యక్రమం చేస్తున్నారు వివరణ ఇవ్వగలరు**

**చుంచు రామకృష్ణ :** ఆదివాసీల అస్తిత్వం , అభివృద్ధి కోసం ఆధ్యాత్మిక క్రమశిక్షణతో పాటు, ఆహారం కూడా ప్రధానమైనది అని భావించి, ఈ మధ్య చిరు ధాన్యాల వల్ల ఎంతో పౌష్టికాహారం లభిస్తుందని, వీటిని పూర్వం ఎక్కువగా ఆదివాసీలు స్వీకరించడం వల్లనే అనేక ఆరోగ్య సమస్యలకు ముఖ్యంగా షుగర్, బీపీ,గుండెపోటు,కీళ్ల వాతం లాంటి వాటికి దూరంగా జీవించే వారు అనే విషయం గ్రహించి, రక్త హీనత సమస్య నివారించే విప్ప లడ్డు తో పాటు, జొన్న,అవిసె,రాగి,నువ్వుల లడ్డూలను సరియైన పౌష్టికాహారం అందని ఆదివాసీల పిల్లలకు, మహిళలకు,వృద్ధులకు అందించాలనే సంకల్పంతో వాటిని ఆదివాసీ మహిళా శక్తి బృంద సభ్యురాల్లతో తయారు చేస్తూ మారుమూల ఆదివాసీ గుడేల ప్రజలకు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దీనిని పెద్ద ఎత్తున నిర్వహించడానికి దాతల సహకారం తీసుకోవాలని ఆలోచించి, ఈ చిరు ధాన్యాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని విరాళం అందించే ఉద్యోగ కుటుంబ సభ్యులకు 5 రకాల లడ్డూలు ఇవ్వడమే కాకుండా, వారి తరపున 5 గురు ఆదివాసీ బిడ్డలకు కూడా ఈ 5 రకాల లడ్డూలను అందించే కార్యక్రమాన్ని చేపట్టి ముందుగా నేను పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగస్తులను భాగస్వామ్యం చేసుకుని ముందుకు పోవడం జరుగుతుంది.

**తొలి సమయం: చివరిగా ఒక ప్రశ్న. మీ ఆదివాసీ తెగల నుండి అనేక మంది రాజకీయ నాయకులు వివిధ పార్టీల నుండి చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు, గవర్నర్, రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవుల్లో కూడా ఆదివాసీలకు గుర్తింపు ఇస్తున్నారు కదా, మరి మీ తెగల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం, అస్తిత్వం కోసం వారు ఏమీ చేయలేకపోతున్నారా ?**

**చుంచు రామకృష్ణ:** వాస్తవమే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు 7దశాబ్దాల్లో అనేక వందల మంది ఆదివాసీ రాజకీయ నాయకులు చట్టసభల్లో ప్రవేశిస్తున్నారు, మంత్రులుగా పనిచేస్తున్నారు. కానీ ఇక్కడ సమస్య ఏమిటంటే ఇన్ని దశాబ్దాలు గడిచినా మాకు రాజ్యాంగం ప్రకారం దక్కవలసిన ప్రయోజనాలు, రిజర్వేషన్ ఫలాలు దక్కపోగా, అడవిపై ఆధారపడి జీవించే మమ్మల్ని మావోయిస్ట్ పేరుతో పొగ బెట్టి అడవులనుండి నిర్ధాక్షిణ్యంగా సాగనంపుతున్నారు. చివరికి మేము పూజించుకునే సంస్కృతిని కూడా అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం. ఐతే ఇవే పార్టీలు, పాలకులు ఆదివాసీ ఆడబిడ్డలను గుర్తించి రాజకీయంగా ఉన్నత పదవులు ఇవ్వడం సంతోషకరం. కానీ ఎందుకు ఇవే పార్టీలు, పాలకులు ఆదివాసీ తెగల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం ఆలోచన చేయడం లేదు. చిన్న వయసులో విప్లవ భావజాలం వైపు ఆకర్షితమై, తదనంతరం ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుగుణంగా రాజకీయాల్లో చేరి తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి కోయ తెగ ఆడబిడ్డ శ్రీమతి దనసరి సీతక్క మంత్రి గా వున్నా, ఛత్తీస్గఢ్ నుండి మొట్ట మొదటి గోండు తెగ ఆడబిడ్డ ఉయికే అనసూయ గవర్నర్ గా వున్నా, ఒడిస్సా సంతాల్ తెగ నుండి మొట్ట మొదటి సారిగా దేశ అత్యున్నత స్థాయి రాష్ట్రపతి గా శ్రీమతి ద్రౌపదీ ముర్ము గారు ఉన్నా ఎందుకు ఈ దేశ మూల వాసులైన ఆదివాసీ తెగల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు రాష్ట్ర, కేంద్ర పాలకులు, రాజకీయ పార్టీలు ఆలోచించడం లేదు అని మదనపడుతూనే , ప్రతి ఆదివాసీ ఈ దేశ మూల వాసుల సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. ప్రకృతిని, ప్రకృతిలోని పంచభూతాలను, సప్త గుణాలు(7), పంచ భూతాలు (5), అనంత శక్తి కలిగిన నిర్గుణాకారుడు(0) కి ప్రతి రూపంగా సూర్యుడు,భూమి,తల్లి, తండ్రులు, గురువే దైవంగా ఆ పరమేశ్వరుని, అర్ధ నారీశ్వరున్ని, పెర్సపెన్ పేరుతో రాతి లింగాన్ని పూజించే, జగన్మాత జగత్ శక్తి స్వరూపిణి ని దాయి కాళీ కంకళిని దీపం జ్యోతి రూపంలో పూజించే , ఈ మానవ జన్మకు కారణమైన పితృ దేవతలను మరువకుండా , వారిని అనల్ పెన్ పడగ డాలు గుడ్డలు, బరాలతో ఆరాధించే గొప్ప సంస్కృతిని అర్థం చేసుకోకుండా, సృష్టిలోని అన్ని మత సిద్ధాంతాలకు మూలమైన ఆదివాసీ తత్వాన్ని గౌరవించకుండా ముందుకు పోతే మానవాళి జీవించడానికి అవసరమైన ప్రకృతి నాశనం కావడమే కాకుండా ప్రకృతి విధ్వంసాలకు గురి కాక తప్పదు.

అదేవిధంగా ఒక నాడు ఆదివాసీ తెగల ప్రజలు అడవిలో సేకరించే చిరు ధాన్యాలతో ( జొన్న, కొర్ర,రాగి, ఊదలు,అరికెలు, సామలు)కూడిన పౌష్టిక ఆహారం, విప్ప,తునికి,పాల, ముర్రి పండ్లు, ఎల్లేరు,చెన్నంగి దుంపలు , బొద్ది, గలిజేరు, తుంటి, చెంచల చింతాకు వంటి ఆకు కూరలు నేడు మళ్లీ తిరిగి నాగరిక సమాజం ఆరోగ్యం కోసం స్వీకరించడాన్ని ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలి. ఈ దేశంలో ఆధ్యాత్మిక క్రమశిక్షణకు మూలం, ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారాన్ని అందించడంలో మూలం ఆదివాసీ తెగలే అనే సత్యాన్ని గ్రహించి అటువంటి ఆదివాసీ తెగలను కాపాడాల్సిన బాధ్యత పార్టీలు,పాలకులు, అధికారులు,మేధావులు, పాత్రికేయులు ప్రతి ఒక్కరిపై ఉంది. సర్వేజనా సుఖినోభవంతు అనే సిద్ధాంతమే ఆదివాసీ తత్వం. మానవ సేవే మాధవ సేవ అంటూ ప్రతి ఒక్కరికి సేవ, సేవ చేస్తూ జీవించడమే అసలైన ప్రకృతి పూజా విధానం.

## కవిత సామాజిక తెలంగాణ రాగానికి

# "స్వరకర్త కెసిఆర్"

## రైతుబంధులో శాస్త్రీయత లేదు...

**- భూమి లేని పేదలకు ఏమి చేయలేక పోయాం - తలసరి ఆదాయం తేడాలెందుకు!**


**ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ ఓట్ బ్యాంక్ ను ప్రోది చెయ్యడానికే కొత్త నాటకానికి తెర**

"కెసిఆర్ కుటుంబం లో రాజకీయ సంక్షోభం ఏర్పడిందా! కవిత లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్ళడానికి కుటుంబ సభ్యుల కుట్రలే కారణంగా భావిస్తూ సొంత రాజకీయకుంపటి పెట్టుకుంటోందా! బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటే అంటున్న బీజేపీ, లేదు లేదు బిజెపి బీఆర్ఎస్ ఒకటే అంటున్న కాంగ్రెస్ ఈ రెండు జాతీయ పార్టీల బి ఆర్ ఎస్ నలిగి పోకుండా తెలంగాణ లో బిఆర్ఎస్ మనుగడ ను కాపాడు కోవడానికి కెసిఆర్ రాజకీయ వ్యూహమా! అనేక ప్రశ్నలు తెలంగాణా రాజకీయవర్గాల్లో సర్వత్రా చర్చలతో పాటు కల్వకుంట్ల కవిత మాటల పై ఆసక్తి చోటుచేసుకుంది కవిత కొత్త పార్టీ పెడుతుందా!బీసీ కార్డు పై ఎస్సీ ఎస్టీ బీసీ ఓట్ బ్యాంక్ ను ప్రభావితం చేస్తుందా! అనే మాటను అంటుంచితే రైతుబందును కవిత తృణీకరించి మాట్లాడే మాటలవెనుక, సామాజిక తెలంగాణా రాగం మొత్తానికి కెసిఆరే కథ, దర్శకత్వం స్క్రీన్ ప్లే, స్వరకల్పన అనే అనుమానాలు అభిప్రాయాలు తెలంగాణ సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి.

బీజేపీ కాంగ్రెస్ రెండు జాతీయ పార్టీలు బీసీ కులగణన, జనాభా లెక్కలతోపాటు కులగణన అంశం తెరమీదికి ఒచ్చింది. ఇదే అదనుగా కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపిల నడుము కెసిఆరే రాజకీయవ్యూహత్మక ఎత్తుగడలో భాగంగా కవిత సామాజిక తెలంగాణ రాగానికి స్వరకర్త అయి ఉండ వచ్చును అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి, ఈమధ్య కాలంలో వరంగల్ రజతోత్సవసభ లో కెసిఆర్ పల్చ బడిన స్పీచ్, కవిత సామాజిక తెలంగాణ అంశం కంటే ముందు కొన్ని రాజకీయ పరిణామాలు చర్చిద్దాం "

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి**
**మహబూబాబాద్ మే 2:**

కవిత సామాజిక తెలంగాణ అంశాన్ని ఎత్తుకోవడానికి ప్రధానంగా రెండు అంశాలు ముందుకొస్తున్నాయి, టిఆర్ఎస్ పేరున ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని రెండు దఫాలుగా తిరుగులేకుండా గులాబీ జెండాను ఎగరేశారు. అంతటితో కెసిఆర్ ఆగకుండా కేంద్ర రాజకీయాలల్లో చక్రం తిప్పాలి అనుకున్నాడు టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చాడు వర్కౌట్ కాలేదు బొక్క బోర్లా పడ్డారు. తెలంగాణతో పేగు బంధాన్ని తెంచుకున్నాడు. తిరిగి తెలంగాణ లో తన మార్క్ ను ప్రూవ్ చేసుకోడానికి, తెలంగాణా ఉద్యమం తరహా లో మరో ఉద్యమం లేవదీసి ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ ఓట్ బ్యాంక్ ను ప్రభావితం చేయడానికి రాజకీయ ఎత్తుగడలో భాగంగా కవితకు బీసీ కార్డు ఇస్తూ.. సామాజిక తెలంగాణ అంశాన్ని ముందుకు తెచ్చాడని అనుమానాలు విశ్లేషణలు సర్వత్రా వినబడుతు న్నాయి. బీఆర్ ఎస్, కాంగ్రెస్ బీజేపీ మూడు పార్టీలకు సామాజిక తెలంగాణ అంశంగా ఇంకొక ప్రాంతీయ పార్టీ పెట్టడంలో ఉన్న మతల బు ఏమిటి? బీజేపీ కాంగ్రెస్ రెండింటి లో ఎవ రికి అడ్వాంటేజ్ అనే చర్చలు కూడా ఉన్నాయి.



### కవిత మాట్లాడిన మాటలు పూర్తిగా కెసిఆర్ పై దిక్కార స్వరంగా భావించవచ్చునా!

రైతు బందు అనేది పెద్ద ఓటు బ్యాంక్ పథకంగా, ఫేక్ భూములు, గుట్టలు, రియల్ భూములకు, వందల ఎక్రలు ఉన్న బడాబాబులకు ప్రభుత్వం కజానాను ఊడ్చి పెట్టారు,సందర్భంగా రైతు బందు భూస్వాముల బందు అనడం విడ్డురంగా ఉన్నది అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.. భూమి లేని పేదోళ్ల పై ఆమె కురిపించిన మమకారం బాగున్నప్పటికీ జనాని కి కనెక్ట్ అవుతుందా అంటే ఆసక్తికరం గాను ఆశ్చర్యం గాను ప్రజల్లో అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### వరంగల్ రజకీయతోత్సవ సభ సారాంశం-కెసిఆర్ ఉపన్యాసం.

మొత్తానికి కాంగ్రెస్ నే టార్గెట్ చేశారు,ఎంపీ ఎన్నికల్లో జీరో రిజల్ట్ ఒచ్చింది, బీజేపీ కి 35% ఓట్లు వచ్చాయి బిఆర్ఎస్కు 17% ఓట్లు వచ్చాయి బిఆర్ఎస్ 20% ఓట్లు తగ్గాయి, అయినా కాంగ్రెస్ నే టార్గెట్ చేసి మాట్లాడారు. మొన్న జరిగిన ఫహల్గం ఉగ్ర దాడి గురించి గాని, వక్ఫ చట్టం గురించి కనీసం రాజకీయాలకు అతీతంగా దేశభక్తిని చాటుతూ ప్రాధాని మోడీకి ముందుకు నడువండి సపోర్ట్ చేయక పోవడం గమనార్హం. గత 10 ఏళ్ల కెసిఆర్ పాలన లో ఏ సభలోనైనా కెసిఆర్ బిజెపిని తులనాడుతు మాట్లాడేది,రజతోత్సవ సభలో బిజెపి పై పల్లెత్తు మాట జారలేదుఅంటే.. బీజేపీ తో పోరాడడానికి కెసిఆర్ సముఖంగా లేరు అని తెలుస్తోంది, కనుక కెసిఆర్ టార్గెట్ అంతా కాంగ్రెస్సే అయ్యి ఉండవచ్చును, ఇన్ని రాజకీయ పరిణామాల మధ్య కవిత సామాజిక తెలంగాణ కొత్త రాగానికి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నుండి కదలిక వస్తుందా!వర్కౌట్ అవుతుందా వేచి చూడాలి